GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 02-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# భక్తి ప్రవాహం...సేవల సాఫల్యం..!!



- అంకితభావంతో విజయవంతమైన అంత్య పుష్కరాలు
- భవిష్యత్ గోదావరి పుష్కరాలకు ఇదే స్ఫూర్తి : శైలజ రామయ్యర్
- సమన్వయంతో పనిచేసిన అన్ని శాఖలకు ప్రశంసలు
- భక్తుల సంతృప్తే మా బాధ్యత అని అధికారుల వ్యాఖ్య

9లో



# పేదల 'సొంతింటి కల' సాకారం..!!

- మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం
- అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించడమే లక్ష్యం : మంత్రి శ్రీధర్ బాబు
- ఇళ్ల ప్రారంభోత్సవం లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాలు





# ప్రజా సమస్యలకు ప్రజావాణి వేదిక: ఎస్పీ పరితోష్ పంకజ్

- ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం
- ప్రజావాణిలో ప్రజల వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ
- మధ్యవర్తులను నమ్మొద్దు.. నేరుగా పోలీసులను సంప్రదించండి: ఎస్పీ
- ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు

2లో

# ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు: కలెక్టర్ ప్రతీక్ జైన్
- ప్రజల వినతులకు త్వరితగతిన పరిష్కారం చూపాలి
- ప్రజావాణిలో 73 ఫిర్యాదులు స్వీకరణ
- సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి: కలెక్టర్
- ప్రజావాణి దరఖాస్తులపై అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాలు

# ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి





**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 01:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిగణించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో కలెక్టరేట్‌లో 38, సంగారెడ్డి డివిజన్‌లో 5, ఆందోల్ డివిజన్‌లో 1, నారాయణఖేడ్ డివిజన్‌లో 9, జహీరాబాద్ డివిజన్‌లో 20 ఫిర్యాదులు నమోదైనట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారుపల్లి,ఉప్పలపాడు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం



**ఆత్మకూరు(ఎం),జూన్1/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి,ఉప్పలపాడు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జూన్ 1న రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.పేద ప్రజలకు సొంతింటి కలను సహకారం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఈ సందర్భంగా పారుపల్లి, ఉప్పలపాడు గ్రామాలలో నిర్మించిన ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పారుపల్లి సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్,ఉప్పలపాడు సర్పంచ్ చిన్నం బీరప్ప మరియు వార్డ్ మెంబర్లు,నాయకులు, గ్రామప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికపై సంగారెడ్డి క్రీడాకారుల సత్తా

**52 పతకాలతో మెరిసిన మాస్టర్స్ అథ్లెటిక్స్ జట్టు**

**అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 01:** అంతర్జాతీయ క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి సంగారెడ్డి జిల్లాకు, దేశానికి గుర్తింపు తీసుకొచ్చిన మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులను పటాన్‌చెరు ఎమ్మెల్యే, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ ప్యాట్రన్ గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు. గత నెల 23, 24 తేదీల్లో శ్రీలంక రాజధాని కొలంబోలో నిర్వహించిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ మీట్‌లో భారతదేశం తరఫున సంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు చెందిన 14 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 35 నుంచి 100 సంవత్సరాల వయస్సు గల క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీ పడి మొత్తం 52 పతకాలను కైవసం చేసుకున్నారు. వీటిలో 27 బంగారు, 11 వెండి, 14 కాంస్య పతకాలు ఉన్నాయి.దఅంతర్జాతీయ పోటీల్లో విజయవంతమైన ప్రదర్శన అనంతరం క్రీడాకారులు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే జీఎంఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానించారు. గత రెండు దశాబ్దాలుగా తమ క్రీడా కార్యక్రమాలకు అందిస్తున్న సహకారానికి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ, 80,



90 ఏళ్ల వయస్సులోనూ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం యువతకు ఆదర్శమని కొనియాడారు. క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రం, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఫహీం ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి శామ్యూల్, ఉపాధ్యక్షులు బాలయ్య, నరేందర్ రెడ్డి, భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్లోర, సభ్యులు కరుణాకర్ రావు, మల్లయ్య గౌడ్, నిర్మల, అనసూయ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలకు ప్రజావాణి వేదిక: ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 01:** ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అంశాలపై స్థానిక ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మధ్యవర్తులను నమ్మకుండా తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశం చేసిన పీఏసీఎస్ చైర్మన్ జయసుధ

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** పేదింటి కలల సాకారం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం సోమవారం మండల కేంద్రంతో పాటు బక్క హేమల తండా, కొత్త తండా గ్రామాల్లో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలు శాశ్వత నివాసాన్ని పొందడం ఆనందదాయకమని పేర్కొన్నారు.గృహ ప్రవేశ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన గృహంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,గుగులోతు కృష్ణా నాయక్, శ్రీను,మూడ్ మోహన్ నాయక్ గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.





## సేవా గుణాన్ని చాటుకున్న వీరాభిమాని అనంత సాయి గౌడ్

**మునుగోడు క్రైమ్ మిర్రర్, జూన్ 01:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన వీరాభిమాని అనంత సాయి గౌడ్ పలు సామాజిక, సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా.. ఈ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మునుగోడు మండల కేంద్రంలో 300 మజ్జిగ ప్యాకెట్లను ప్రజలకు, బాటసారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా, స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం 6 కుర్చీలను పోలీస్ సిబ్బందికి అందజేశారు. తన సేవా గుణాన్ని చాటుకుంటూ సికింద్రాబాద్‌లో నిరుపేదలకు అన్నం ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనంత సాయి గౌడ్ మాట్లాడుతూ "మా ప్రియతమ నాయకుడు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ప్రజలకు సేవ చేయడమే ఆయన ఆశయం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యంగా పేద విద్యార్థుల చదువుల కోసం నా వంతు చేయూతను అందిస్తానని" ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా సమాజానికి ఉపయోగపడేలా ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపట్టిన అనంత సాయి గౌడ్ ను పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.

## పురాతన ఆలయాల అభివృద్ధి చరిత్రలను వెలికితీయడం పూర్వజన్మ సుకృతం

- ఛత్రపతి శివాజీ యువసేన భాగ్యనగర్ అధ్యక్షులు బైలుర యోగేష్ ప్రభు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సనాతన ధర్మం పురాతన ఆలయాల అభివృద్ధి వాటి చరిత్రలను భావితరానికి చూపుతున్న నరేష్ కుమార్ సేవలు అభినందనీయమని భాగ్యనగర్ చత్రపతి శివాజీ మహారాజ్ యువసేన అధ్యక్షులు బైలుర యోగేష్ ప్రభు పేర్కొన్నారు. సోమవారం నాడు కుక్కట్ పల్లి లోని ఆయన స్వగృహంలో చంద్దిప్ప మరకత శివలింగ నామకరణ భక్తుడు, శంకరపల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ ను శాలువాతో ప్రభుజి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి హిందూ యువకుడు ఒక చత్రపతి శివాజీ లా తయారు కావాలన్నారు. ప్రతి మాతృమూర్తి శివాజీ తల్లి జిజియాబాయిలా పిల్లలను తీర్చిదిద్దాలన్నారు. హిందూ హైందవ గౌరవాన్ని కాపాడడంలో ఎంతకైనా తెగించాలన్నారు. మన భారతదేశం ప్రపంచంలోనే గొప్ప దేశమన్నారు. జూన్ 29 పౌర్ణమి నాడు కృష్ణా పదుకల స్థాపన కోసం గుబ్బడి పతేపురం రావాలని నరేష్ కుమార్ తో పాటు జీఎంకే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మణికంఠలు ఆహ్వానించడం జరిగింది.

# అతిసార నివారణపై ప్రత్యేక దృష్టి

- జూన్ 1 నుంచి రెండు దశల్లో అవగాహన కార్యక్రమాలు
- జీరో చిన్నారుల మరణాలే లక్ష్యం: డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. అనిత



**మంచిర్యాల, జూన్ 1 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో అతిసార (డయేరియా) వ్యాధి నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత ఆదేశించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా తొలి దశలో జూన్ 1 నుంచి 15వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండో దశలో జూన్ 16 నుంచి జూలై 31 వరకు ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్, జింక్ డిపోలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆశా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి ప్రతి ఇంటిలో ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది జిల్లాలో అతిసార వ్యాధి కారణంగా ఒక్క చిన్నారి మరణం కూడా సంభవించకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. తల్లులు, గర్భిణులకు అతిసార నివారణపై అవగాహన కల్పించడంతో పాటు ప్రతి అంగన్‌వాడీ, ఆశా కార్యకర్త వద్ద ఓఆర్ఎస్, జింక్ నిల్వలు ఉండేలా చూడాలని పేర్కొన్నారు. జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా రోటా వైరస్ టీకాను ప్రతి చిన్నారికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేతులను శుభ్రంగా కడుక్కోవడం, సురక్షితమైన తాగునీటిని వినియోగించడం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని చెప్పారు. ముఖ్యంగా జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలు, మురికివాడలు, వలస జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలు, అనాథాశ్రమాలపై వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అతిసారం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోతుందని, అలాంటి పరిస్థితుల్లో వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని తెలిపారు. ఓఆర్ఎస్ తయారీ విధానాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు.

అతిసార నివారణకు సూచనలు

- సబ్బు, నీటితో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.
- శుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని ఉపయోగించాలి.
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.
- తొలి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలి.
- అనుబంధ ఆహారం, పోషకాహారం అందించాలి.
- మరుగుదొడ్లనే వినియోగించాలి.
- రోటా వైరస్, తట్టు టీకాలు వేయించాలి.
- విటమిన్-ఏ సిరప్ ఇవ్వాలి.
- ప్రతి విరోచనం తర్వాత ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలి.

"అతిసార వ్యాధి నుంచి మీ పిల్లలను రక్షించుకోండి" అనే నినాదంతో జిల్లావ్యాప్తంగా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డాక్టర్ అనిత సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డీపీఓ ప్రశాంతి, సుమన్, వసుమతి, రాజేష్, నీలిమ, దిశా కోఆర్డినేటర్, సావిత్రి తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల ప్రయోజనాలు కాపాడాలి : కొంపల్లి గ్రామస్తులు

- కొంపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయుడి నిర్లక్ష్యం
- పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు
- కొంపల్లి గ్రామస్తుల ఆవేదన
- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి




**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల నమోదు పెంపు మరియు విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం, విద్యాశాఖ చేపట్టిన కార్యక్రమాలను కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రధానోపాధ్యాయులు విఫలమయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి, నల్గొండ మరియు పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు నిర్వహించాల్సిన "స్కూల్ ఎన్‌రిచ్‌మెంట్ వీక్" కార్యక్రమాలు పాఠశాలలో సక్రమంగా నిర్వహించబడలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల నమోదు, తల్లిదండ్రుల సమావేశాలు, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు, పరిశుభ్రత కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం చోటుచేసుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొంపల్లి గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, విద్యావంతులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై ఆధారపడిన పేద విద్యార్థుల విద్యా హక్కులకు భంగం కలిగే విధంగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే, క్షేత్రస్థాయిలో కొందరు బాధ్యత గల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అంశాలపై జిల్లా విద్యాశాఖాధికారి వెంటనే విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి, బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కొంపల్లి పాఠశాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. "ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని నీరుగార్చే వారిపై చర్యలు తప్పనిసరి" అని గ్రామస్తులు, గ్రామ యువజన సంఘాలు, విద్యావంతులు తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు స్పష్టం చేసారు.

# గంజాయి సేవిస్తున్న యువకులు అరెస్ట్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణం లోని ఎల్లికల్ రోడ్ లో గంజాయి సేవిస్తున్న కల్వకుర్తి పట్టణానికి చెందిన మహమ్మద్ షఫీ, శివ, అజయ్, ఎల్లికల్ గ్రామానికి చెందిన ఆనంద్, శివ అనే 5 గురు యువకులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కురుమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్ప్రవర్తన కోసం మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చినట్లు పేర్కొన్నారు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు యువకులను డి అడిక్షన్ సెంటర్లో చేర్పించామని ఎస్సై తెలిపారు ప్రభుత్వం నిషేధిత మత్తు పదార్థాలు సేవిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



## అక్రమ అరెస్టులు సరికాదు..!

**బిఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు**

**కేశంపేట(క్రైమ్ మిర్రర్):** ప్రజాస్వామ్యబద్ధంగా జిల్లా కలెక్టరేట్ కు పాదయాత్రగా వెళ్లి ప్రజల ఇబ్బందులు తెలుపుదామంటే అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం సరికాదని బిఆర్ఎస్ మాజీ సర్పంచులు విమర్శించారు. కేశంపేట మండలంలోని పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ కుమార్,అల్వాల బిఆర్ఎస్ నాయకులు తిరుమల్ రెడ్డి శ్రీనివాస్ లను సోమవారం తెల్లవారుజామున కేశంపేట పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ ను తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డు నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.సిద్ధాపూర్ గ్రామ ప్రజల ఆకాంక్షను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళదామనుకుంటే తమను అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి డంపింగ్ యార్డు ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## నూతన బోరు మోటార్ ప్రారంభం.

**కేశంపేట,( క్రైమ్ మిర్రర్):** మండలం పరిధిలోని కొత్తపేట గ్రామ శ్రీ హనుమాన్ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈ అబ్దుల్ బారీ తో కలిసి గ్రామ సర్పంచ్ పట్నూరి హైమావతి జగదీశ్వర్ నూతన బోరు మోటారును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హైమావతి జగదీశ్వర్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఎస్ డి ఎఫ్ నిధులు మూడు లక్షల రూపాయలతో ఆలయానికి వచ్చే భక్తులు, ప్రజలకు నీటి కొరత తలెత్తకుండా నూతనంగా బోరు వేయించి త్రి ఫేజ్ మోటారును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి గ్రామ పాలకవర్గంతో కలిసి కృషి చేస్తున్నామన్నారు. వివిధ కాలనీలలో నీటి ఎద్దడి తలెత్తకుండా సింగిల్ ఫేజ్ మోటార్లను బిగించామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని సర్పంచ్ అన్నారు. బోర్ వేయించాలని కోరిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సర్పంచ్ పట్నూరి హైమావతి జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగన్,వార్డు సభ్యులు పుట్నాల అనూష రాజు, కాడేమోని జంగయ్య,కంటం యాదయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వట్టెల ఆంజయ్య, గ్రామస్తులు రంగు శంకర్, నిర్దవెల్లి జంగయ్య, మామిడి యాదయ్య గౌడ్, లెంకపోతుల కుమార్ గౌడ్, పుట్నాల కృష్ణయ్య, అక్బర్, రమేష్,మల్లేష్, కారోబార్ జంగయ్య పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొందుతున్నారని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన జూలూరీ వీరమణి కి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 42వేల చెక్కును కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం ద్వారా మంజూరైన చెక్కును జూలూరీ వీరమణికి అందచేయడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ హస్తం పేదల నేస్తం అని అన్నారు. అనారోగ్యం పాలైన పేదలకు సిఎంఆర్ఎఫ్ డబ్బులు చేయుతనిస్తుందని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మందికి ఆర్థికంగా చేదోడుగా నిలిచిందని అన్నారు. అర్హులైన వారందరికీ సిఎంఆర్ఎఫ్ సంక్షేమ పథకాలతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ మరియు



అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలను రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సామాజిక తెలంగాణ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ నెంబర్ జహంగీర్ బాబా, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలే మల్లేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కరోళ్ళ రమేష్, జూలూరి శరత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ లీకేజీ సమస్య పరిష్కారం కోసం ప్రజావాణి లో పిర్యాదు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి సాయి కాలనీ, కేశవ్ నగర్ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ కొండాపూర్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ ప్రజావాణిలో శేరిలింగంపల్లి డీజీఎం కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాగం హరి శంకర్ యాదవ్ మాట్లాడుతూ డ్రైనేజీ లీకేజీల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇదే సమస్యపై గతంలో కూడా పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. వినతిపత్రానికి స్పందించిన శేరిలింగంపల్లి డీ జీ ఎం సంబంధిత మేనేజర్‌ను వెంటనే ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిశీలించాలని



ఆదేశించారు. సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమ్‌రాజ్, రవికుమార్, సాయిరామ్, అరుణ్, నరేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆశయాలకు రూపం ఇందిరమ్మ ఇల్లు

**ఆత్మకూరు(ఎం),జూన్ 1/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సామూహిక లక్ష నూతన ఇంద్రమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో మక్తల నరేష్ గౌడ్, చిట్టి రెడ్డి పద్మమ్మ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభం చేసిన సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్.ఈ సందర్భంగా సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు విడుదలవారీగా ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి అని ఆయన మాట్లాడారు.ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెట్టు లలిత భాస్కర్ రెడ్డి, వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెదమ్మా మోహన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, మహిళా సంఘాల లీడర్లు, నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# నార్సింగిలో దళిత భూములపై బడాబాబుల' కన్ను

- 1981లో ఇందిరాగాంధీ హాయంలో కేటాయించిన స్థలం ఆక్రమణకు యత్నంలి
- ప్రభుత్వ హెచ్చరిక బోర్డుపై రంగులు పూసి, అక్షరాలు చెరిపివేసిన అక్రమార్కులు.
- రక్షణ కల్పించి, పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌కు బాధితుల వినతి.

**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం, గండిపేట మండలం నార్సింగి సర్కిల్ పరిధిలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిపై భూబకాసురుల కన్ను పడింది. గతంలో ఎస్సీ వర్గానికి చెందిన నిరుపేద లబ్ధిదారులకు కేటాయించిన స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకోవడానికి కొందరు అక్రమార్కులు ప్రయత్నిస్తున్న ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. తమకు కేటాయించిన భూమిని కబ్జాదారుల నుండి కాపాడి, తమకు పూర్తి హక్కులు కల్పించేలా పట్టాలు మంజూరు చేయాలని బాధితులు సోమరవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి వినతి పత్రం అందించారు. అనంతరం బాధితులు తెలిపిన వివరాల ప్రకారం 1981వ సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నార్సింగి గ్రామానికి చెందిన 30 మంది పేద దళితులను గుర్తించి. వారి జీవనోపాధి నిమిత్తం సర్వే నంబర్ 298/ఆ లోని 2 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిలో ఒక్కొక్కరికి 242 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించారు. అక్కడ కోళ్ల ఫారాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వమే మూడు దఫాలుగా కోడి పిల్లలను పంపిణీ చేసింది. అయితే, అప్పట్లో వచ్చిన తీవ్రమైన తెగుళ్ల కారణంగా 80 శాతం కోళ్లు మృతి చెందడంతో ఆ పథకం మధ్యలోనే నిలిచిపోయింది. అనంతరం ఆర్థిక స్తోమత లేకపోవడం, బ్యాంక్ రుణాలు తీర్చలేకపోవడంతో లబ్ధిదారులు తిరిగి ఆ వ్యాపారాన్ని ప్రారంభించలేకపోయారు. ఆ తర్వాత భూమి రక్షణ కోసం లబ్ధిదారులు ఎస్సీ కార్పొరేషన్ అధికారులను సంప్రదించగా, వారి సలహా మేరకు సదరు స్థలంలో ఇట్టి సర్వే నెంబర్ లోని స్థలం ప్రభుత్వ స్థలం, ఇందులో ఎటువంటి క్రయ విక్రయాలు జరుపకూడదు"అని ఒక బోర్డును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం






నార్సింగి ప్రాంతంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతుండటంతో, కొంతమంది బడా వ్యాపారవేత్తలు, కబ్జాదారులు ఈ భూమిపై పడ్డారు. రెండు రోజుల క్రితం కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే ఆ ప్రభుత్వ బోర్డుపై పసుపు రంగు వేసి, అక్షరాలను చెరిపివేశారు. అంతేకాకుండా, ఆ స్థలంలోకి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేస్తూ, వేధింపులకు పాల్పడుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో ఇందిరమ్మ ఇచ్చిన భూమే మాకు ఆధారం. ఇప్పుడు ఇక్కడ గజం భూమి వేలల్లో పలుకుతుండటంతో అక్రమార్కులు మా స్థలాన్ని లాక్కోవాలని చూస్తున్నారు. మమ్మల్ని బెదిరిస్తున్నారు. కలెక్టర్ గారు వెంటనే స్పందించి, కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. మాకు ఆ స్థలంపై 'పట్టాలు' ఇచ్చి, మా భూమిని మాకు దక్కేలా చూడాలి. ఈ మేరకు బాధితులు నార్సింగి గ్రామ ఎస్సీ వర్గ లబ్ధిదారుల కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ భూమికి సంబంధించిన అన్ని రకాల పాత పత్రాలను అధికారులకు అందజేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు చేతులు జోడించి వేడుకుంటున్నారు. వినతి పత్రం అందించిన వారు దయాకర్,క్రాంతి,విశ్వనాథం, సుధీర్,విశాల్, కీర్తి, రాజ్ శేఖర్ తదితరులు.

# ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆత్మకూరు(ఎం),జూన్1/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్ల" కార్యక్రమంలో భాగంగా జూన్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట పట్టణంలోని ఆరో వార్డులో నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలను ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,ఘనంగా ప్రారంభించారు. యాదగిరిగుట్ట మండలం ఆరో వార్డుకు చెందిన లబ్ధిదారులు రాహుల్ - మాలతి, సుధగాని సంధ్య - నాగేష్ కుటుంబాల ఇందిరమ్మ ఇళ్లలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేయించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టుబట్టలు అందజేసి,పాలు పొంగించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతోదముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హత కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి



నాయకత్వంలో "ఇందిరమ్మ ఇళ్ల" పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పిస్తున్నామని తెలిపారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. లబ్ధిదారులు సంతోషంగా కొత్త ఇంటిలో జీవనం ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు, మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





# జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలి

**తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షానూర్ డిమాండ్**

**ఆత్మకూరు(ఎం),మే31/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు. ఆదివారం రోజున టీజెఏ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇప్పటివరకు జిల్లాలో ప్రెస్ క్లబ్ భవనం లేకపోవడం చాలా దారుణమని అన్నారు. జిల్లా కేంద్రం మరియు వివిధ మండల జర్నలిస్టుల సమస్యలను వివరించడానికి ఒక వేదిక లేకపోవడం వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న ,జిల్లా ఉపాధ్యక్షులు ఖదీర్,రెహమాన్,జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్,సభ్యులు అల్తాఫ్,తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ సీఎం పినరాయి విజయన్ నివాసంపై ఈడీ దాడులను ఖండించిన సీపీఎం

- సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన
- బీజేపీ--కాంగ్రెస్ కుమ్మక్కుతోనే దాడులు: కలికె రాజయ్య

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 31:** కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ నివాసంపై ఈడీ దాడులను నిరసిస్తూ ఆదివారం సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె. రాజయ్య మాట్లాడుతూ.. కేరళలో ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈడీ దాడులు జరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్రపూరితంగా వ్యవహరిస్తూ సీపీఎంను బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాల గొంతును అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను వినియోగిస్తోందని ఆరోపించారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి రాజకీయ వేధింపులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. దేశంలో ప్రశ్నించే స్వరాలను అణచివేయాలని ప్రయత్నిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సీపీఎంపై దాడులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని తెలిపారు. ఈడీ వంటి సంస్థలు అధికార పార్టీ చేతుల్లో పనిచేయకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్, ముత్యాలు, గొట్టయ్య, నవీన్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.





## తిమ్మాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన సర్పంచ్ కొసన లక్ష్మి కిష్టయ్య

**ఆత్మకూరు(ఎం),జూన్1/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజు ఆలేరు ఎమ్మెల్యే ఆదేశానుసారం ఇందిరమ్మ ఇళ్లను సర్పంచ్ కోసన లక్ష్మి కిష్టయ్య యాదవ్ రిబ్బన్ కటింగ్ చేసి కొసన రాజమ్మ గోపయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు మహేష్, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్,వార్డు మెంబర్ తుమ్మల మహేందర్ రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, నాయకులు,ఇళ్ల లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్

**ఆత్మకూరు(ఎం),జూన్1/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం లోడి లక్ష్మమ్మ ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,అధికారులు, నాయకులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, జూన్ 1, క్రైమ్ మిర్రర్:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ దంపతులు, డిఎస్పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి, సిఐ జి.మన్మథ కుమార్, ఎస్ఐ యాదగిరి, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో కేక్ కటింగ్ నిర్వహించి 600 మంది అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య. వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెనగోని అంజయ్య గౌడ్ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు,మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్ , మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ , కౌన్సిలర్లు, వివిధ







గ్రామాల సర్పంచ్లు,జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల నెరవేరుతుంది

**మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,00,000 గృహ ప్రవేశ వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అట్టి ప్రణాళికలో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో మంజూరు కాబడిన 186 ఇండ్లలో 138 ఇండ్లు వివిధ దశలలో నిర్మాణములో ఉన్నవి. అందులో ఈ రోజు అనగా తేది: 01.06.2026 న 61 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాబడి గృహ ప్రవేశ కార్యక్రమాలు చండూరు మున్సిపాలిటీలోని చండూరు, అంగడిపేట మరియు లకినేనిగుడెం పరిధిలో పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల సొంత ఇంటికాలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు ఈ సందర్భంగా గృహ ప్రవేశం చేసిన దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం , వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు జెల్ల ధనమ్మశ్రీనివాస్, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్ కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళమారయ్య, మొగుదాల సత్తమ్మవెంకన్న, షేక్ సలీమా షరీఫ్ గార్లు, వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, బి. సాయిరాం మరియు బిల్ కలెక్టర్స్ పాల్గొనడం జరిగింది.

# అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ: నిరుడు శేఖర్ ముదిరాజ్

**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ) :** జూన్ 2న జరుపుకునే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కోట్లాది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. దశాబ్దాల పాటు సాగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థులు, యువత, రైతులు, కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి అమరత్వమే నేటి స్వరాష్ట్ర సాకారానికి పునాది అని కొనియాడారు. తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక పాత్ర పోషించిందని శేఖర్ ముదిరాజ్ గుర్తుచేశారు. నాడు పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతగా ఉన్న మాజీ కేంద్ర మంత్రి దివంగత సుష్మా స్వరాజ్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను బలంగా వినిపించారని కొనియాడారు. చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యం.. తెలంగాణ ప్రజల



మనోభావాలను గౌరవించాలి అంటూ ఆమె చేసిన సింహగర్జన ఉద్యమకారుల్లో కొత్త ఆశలు నింపిందన్నారు. నాటి పార్లమెంట్‌లో బీజేపీ గనుక గళం విప్పకపోయి ఉంటే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు మరింత ఆలస్యమయ్యేదని ఆయన అభిప్రాయ పడ్డారు.?అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా యువతకు ఉపాధి, రైతులకు భరోసా, పేదలకు సంక్షేమం అందే నిజమైన ప్రజాస్వామ్య తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మణికొండ -- పుప్పాలగూడ -- నెక్నాంపూర్

**ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై**

**బీఆర్ఎస్ నాయకుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆవేదన**

**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ ప్రాంతాల ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులు, అభివృద్ధి అవకాశాలు, సంక్షేమ పథకాల అమలులో ఈ ప్రాంతాల ప్రజలు వివక్షకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 80 వేల మంది ఓటర్లు ఉన్నప్పటికీ కేవలం రెండు కార్పొరేటర్ స్థానాలు మాత్రమే కేటాయించడం ఆశ్చర్యకరమని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో నార్సింగి ప్రాంతంలో సుమారు 35 వేల మంది ఓటర్లు ఉండగా మూడు కార్పొరేటర్ స్థానాలు కేటాయించడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పుప్పాలగూడ ప్రాంత ప్రాధాన్యతను తగ్గించే విధంగా తీసుకుంటున్న నిర్ణయాలు అక్కడి ప్రజల ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీస్తున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు డబల్ బెడ్ రూముల కేటాయింపుల విషయంలో కూడా స్పష్టమైన అసమానత కనిపిస్తోందని బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. నార్సింగి ప్రాంతంలో 198 మంది లబ్ధిదారులకు అవకాశం కల్పించగా, మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ ప్రాంతాలను కలిపి కేవలం 100 మందికి మాత్రమే అవకాశం ఇవ్వడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల ప్రజల పట్ల ప్రభుత్వం ఎందుకు వివక్ష చూపుతోందో



ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతి పౌరుడిని సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని ఆయన అన్నారు. ఒక ప్రాంతానికి అధిక ప్రాధాన్యత, మరో ప్రాంతానికి నిర్లక్ష్యం చూపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వం విధించే అన్ని పన్నులు సమానంగా చెల్లిస్తున్న ప్రజలకు సంక్షేమ పథకాల పంపిణీలో, రాజకీయ ప్రాతినిధ్యంలో ఎందుకు అసమానతలు చూపుతున్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతున్న సమయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన నాయకులు ఎందుకు స్పందించలేదన్న ప్రశ్న ప్రజల్లో ఉత్పన్నమవుతోందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం మాత్రమే కాకుండా, ప్రజల సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత కూడా నాయకులపై ఉందని గుర్తు చేశారు. మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ ప్రాంతాల ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగు తుందని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి స్పష్టం చేశారు.

# సర్వే నెంబర్ 518 నిషిద్ధ జాబితా (22-ఏ) నుండి తొలగించి, పేద ప్రజలకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలి

**వడాయిగూడెం సర్పంచ్ నీల శిరీష**

**ఆత్మకూరు(ఎం),జూన్1/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం(రాయగిరి)గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 518 లో దశాబ్దాలుగా నివాసముంటున్న పేద ప్రజల గృహాలను, ప్రజా అవసరాల కోసం నిర్మించిన భవనాలను నిషిద్ధ జాబితా (22-ఏ) నుండి వెంటనే తొలగించాలని గ్రామ సర్పంచ్ నీల శిరీష డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కి గ్రామ పంచాయతీ తరపున ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీల శిరీష మాట్లాడుతూ వడాయిగూడెం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 518 లో సుమారు 467 ఎకరాల విస్తీర్ణం కలదని, ఇందులో గత 70-80 సంవత్సరాలుగా వందలాది మంది పేద కుటుంబాలు ఇండ్లు నిర్మించుకుని జీవిస్తున్నారని తెలిపారు. వీరందరికీ గ్రామపంచాయతీ ద్వారా ఇంటి నెంబర్లు, విద్యుత్ కనెక్షన్లు, నల్లా కనెక్షన్లు ఉన్నాయని, ప్రతి ఏటా వీరు క్రమం తప్పకుండా ఇంటి పన్నులు కూడా చెల్లిస్తున్నారని వివరించారు. అలాగే బ్యాంకు రుణాలు కూడా పొంది ఉన్నారని పేర్కొన్నారు. అయితే, రెవెన్యూ రికార్డులలో ఈ సర్వే నెంబర్ మొత్తం పొరపాటున "భూదాన్ భూమి"గా తప్పుగా నమోదు కావడం వల్ల, ప్రస్తుతం ఇక్కడ ఉన్న నివాస గృహాలతో పాటు గ్రామానికి చెందిన దేవాలయాలు, పాఠశాలలు, మహిళా సంఘ భవనాలు, మరియు గ్రామ



పంచాయతీ ప్రభుత్వ భవనాలు కూడా నిషిద్ధ జాబితా (22-ఏ) లోకి వెళ్లాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల సామాన్య ప్రజలు తమ ఇండ్లను రిజిస్ట్రేషన్ చేసుకోలేక, అత్యవసర సమయాల్లో బ్యాంకు రుణాలు పొందే అవకాశం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కష్టపడి కట్టుకున్న ఇంటిపై చట్టబద్ధమైన హక్కులు లేక గ్రామస్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కావున, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని, ఈ సర్వే నెంబర్ 518 లోని నివాస గృహాలకు, ప్రభుత్వ భవనాలకు నిషిద్ధ జాబితా (22-ఏ) నుండి విముక్తి కల్పించి, పేద ప్రజలకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించడం ద్వారా న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుక్కల శంకర్ యాదవ్ వార్డు సభ్యులు బబ్బూరి సభిత శంకర్ గౌడ్, పబ్బాల ఉమా రమేష్, చుక్కల దుర్గయ్య యాదవ్, కోట సుధాకర్, కోట సుధావాణి, బబ్బూరి భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా కాసర్ల శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్,జూన్ 01, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కాసర్ల శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన చేతుల మీదుగా సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... తన మీద నమ్మకంతో తనను చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, సహాయ సహకారాలు



అందించిన కాంగ్రెస్ పార్టీ సహచర మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బిర్ల ఐలయ్య, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల 'సొంతింటి కల' సాకారం..!!

**మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం**

**అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించడమే లక్ష్యం : మంత్రి శ్రీధర్ బాబు**

**ఇళ్ల ప్రారంభోత్సవం లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాలు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు గృహ సౌకర్యం కల్పించడంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవన స్థితిగతులను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హసీనా భాను, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు మరియూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుల్లాయగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

**ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహ ప్రవేశం చేయించిన సర్పంచ్ రామలింగయ్య యాదవ్**




**ఆత్మకూరు(ఎం),జూన్1/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామంలో సోమవారం రోజు రచ్చమల్ల లలిత పాండు ఇందిరమ్మ గృహప్రవేశం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామలింగయ్య,ఉప సర్పంచ్ తండా రమేష్,గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్,హౌసింగ్ ఏఈ రవిచందర్,వార్డ్ నెంబర్లు చిలుకూరి సత్తయ్య,బిన్నబేయన మహేష్,ఆవుల సుహాసిని,బత్తిని పుశమ్మ,పెసర కవిత,కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి శంకర్ రెడ్డి, ఉడతల నరేష్,బత్తిని చంద్రయ్య, గ్రామ సిబ్బంది,పోతురబోయిన నాగరాజు,తండ భూషణం మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశం చేసిన పీఏసీఎస్ చైర్మన్ జయసుధ



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** పేదింటి కలల సాకారం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం సోమవారం మండల కేంద్రంతో పాటు బక్క హేమల తండా, కొత్త తండా గ్రామాల్లో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలు శాశ్వత నివాసాన్ని పొందడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గృహ ప్రవేశ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన గృహంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, గుగులోతు కృష్ణా నాయక్, శ్రీను, మూడ్ మోహన్ నాయక్ గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు ప్రజావాణి వేదిక: ఎస్పీ పరితోష్ పంకజ్

- ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం
- ప్రజావాణిలో ప్రజల వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ
- మధ్యవర్తులను నమ్మొద్దు.. నేరుగా పోలీసులను సంప్రదించండి: ఎస్పీ
- ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 01:** ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అంశాలపై స్థానిక ఎస్‌హెచ్ఓలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. స్థానిక పోలీస్ స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మధ్యవర్తులను నమ్మకుండా తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.

## నూతన పార్కుల ఏర్పాటుతో ఆరోగ్యం..! ఆహ్లాదం..!!

- శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- 24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు..!



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 01:** అమీన్పూర్, పటాన్‌చెరు సర్కిళ్ల పరిధిలోని డివిజన్లలో 24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల అయ్యాయని ప్రతి పార్కుని ప్రజల కోసం ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఫేజ్ 2 కాలనీ పార్కు, హుడా కాలనీ పార్కు 2 కాలనీలలో ఒక కోటి 40 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణాలు, గ్రామాల్లో నూతన పార్కుల ఏర్పాటు ద్వారా ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదానికి దోహదపడుతుందని తెలిపారు. పార్కులు పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణంలో నడక, వ్యాయామం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. పార్కుల అభివృద్ధితో పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుతో పాటు ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు పార్కులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహశీల్దార్ సరస్వతి, పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషన్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, డిఈ కృష్ణవేణి, యుబిడి మేనేజర్ విక్రమ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ అరెస్ట్ అప్రజాస్వామికం

- మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** తెలంగాణ ఉద్యమకారులను, ప్రభుత్వంపై ప్రశ్నించే గొంతుకులను అక్రమ అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు నిదర్శనం అని అక్రమ అరెస్టులతో తెలంగాణ ఉద్యమ కారులను ప్రశ్నించే గొంతుకులను ఆపలేరని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వమని దమ్ము ధైర్యం ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసిరారు. రెండున్నర సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏం లేదని ఇంకా రెండు సంవత్సరాలు అయితే వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. దమ్ము ధైర్యం కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం రేవంత్ రెడ్డి ఆపి చూడమని సవాలు విసిరారు. రైతులను నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో ఉందని మహిళలకు 2500 ప్రతినెలా ఇస్తానని చెప్పి నట్టేట ముంచారని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఉద్యమం ప్రారంభమవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని వారు అన్నారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెట్టకుండా ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని చిల్లర రాజకీయాలు మానుకోవాలని దశరథ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అంతర్జాతీయ వేదికపై సంగారెడ్డి క్రీడాకారుల సత్తా

- 52 పతకాలతో మెరిసిన మాస్టర్స్ అథ్లెటిక్స్ జట్టు
- అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 01:** అంతర్జాతీయ క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి సంగారెడ్డి జిల్లాకు, దేశానికి గుర్తింపు తీసుకొచ్చిన మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులను పటాన్‌చెరు ఎమ్మెల్యే, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ ప్యాట్రన్ గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు. గత నెల 23, 24 తేదీల్లో శ్రీలంక రాజధాని కొలంబోలో నిర్వహించిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ మీట్‌లో భారతదేశం తరఫున సంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు చెందిన 14 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 35 నుంచి 100 సంవత్సరాల వయస్సు గల క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీ పడి మొత్తం 52 పతకాలను కైవసం చేసుకున్నారు. వీటిలో 27 బంగారు, 11 వెండి, 14 కాంస్య పతకాలు ఉన్నాయి. అంతర్జాతీయ పోటీల్లో విజయవంతమైన ప్రదర్శన అనంతరం క్రీడాకారులు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే జీఎంఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానించారు. గత రెండు దశాబ్దాలుగా తమ క్రీడా కార్యక్రమాలకు అందిస్తున్న సహకారానికి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ, 80, 90 ఏళ్ల వయస్సులోనూ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం యువతకు ఆదర్శమని కొనియాడారు. క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రం, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఫహీం ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి శామ్యూల్, ఉపాధ్యక్షులు బాలయ్య, నరేందర్ రెడ్డి, భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్లోర, సభ్యులు కరుణాకర్ రావు, మల్లయ్య గౌడ్, నిర్మల, అనసూయ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ అరెస్ట్ అప్రజాస్వామికం

**-మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** తెలంగాణ ఉద్యమకారులను, ప్రభుత్వంపై ప్రశ్నించే గొంతుకలను అక్రమ అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు నిదర్శనం అని అక్రమ అరెస్టులతో తెలంగాణ ఉద్యమ కారులను ప్రశ్నించే గొంతుకలను ఆపలేరని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వమని దమ్ము ధైర్యం ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసిరారు. రెండున్నర సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏం లేదని ఇంకా రెండు సంవత్సరాలు అయితే వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. దమ్ము ధైర్యం కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం రేవంత్ రెడ్డి ఆపి చూడమని సవాలు విసిరారు. రైతులను నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో ఉందని మహిళలకు 2500 ప్రతినెలా ఇస్తానని చెప్పి నట్టేట ముంచారని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఉద్యమం ప్రారంభమవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని వారు అన్నారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెట్టకుండా ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని చిల్లర రాజకీయాలు మానుకోవాలని దశరథ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పుల్లాయగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

**ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహ ప్రవేశం చేయించిన సర్పంచ్ రామలింగయ్య యాదవ్**



**ఆత్మకూరు(ఎం),జూన్1/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామంలో సోమవారం రోజు రచ్చమల్ల లలిత పాండు ఇందిరమ్మ గృహప్రవేశం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామలింగయ్య,ఉప సర్పంచ్ తండా రమేష్,గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ రవిచందర్,వార్డ్ నెంబర్లు చిలుకూరి సత్తయ్య, బిన్నబేయన మహేష్,ఆవుల సుహాసిని,బత్తిని పుశమ్మ, పెసర కవిత, కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి శంకర్ రెడ్డి, ఉడతల నరేష్,బత్తిని చంద్రయ్య, గ్రామ సిబ్బంది, పోతురబోయిన నాగరాజు, తండ భూషణం మరియు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి ప్రవాహం...సేవల సాఫల్యం..!!

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతి అంత్య పుష్కరాలు విజయవంతంగా పూర్తయ్యాయని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. పుష్కరాల నిర్వహణలో విశేషంగా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ సోమవారం శ్రీ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయం ఆలయ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, గత 12 రోజులుగా నిరంతరాయంగా శ్రమించిన ప్రతి ఒక్కరి సేవలు అమూల్యమని కొనియాడారు. చిన్నపాటి ఫిర్యాదు కూడా రాకుండా లక్షలాది మంది భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ పుష్కరాలను సమర్థవంతంగా నిర్వహించడం గొప్ప విజయమని పేర్కొన్నారు. ఈ విజయానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టి కృషే కారణమని అన్నారు. ఒక శాఖగా కాకుండా సమన్వయంతో పనిచేసిన రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, అటవీ, పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ సిబ్బంది, మీడియా ప్రతినిధులు అందరూ అభినందనీయులని తెలిపారు. కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరి పాత్ర పుష్కరాల విజయవంత నిర్వహణలో కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ నిద్రాహారాలు మానుకుని నిరంతర పర్యవేక్షణతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారని ఆమె వివరించారు.



పుష్కరాలకు వచ్చిన ప్రతి భక్తుడు అమ్మవారి, స్వామివారి దర్శనం చేసుకుని సంతృప్తిగా, క్షేమంగా తిరిగి వెళ్లడం ఆనందకర విషయమని అన్నారు. భవిష్యత్తులో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను కూడా ఇదే స్ఫూర్తితో మరింత వైభవంగా నిర్వహించాలని సూచించారు. సరస్వతి అంత్య పుష్కరాల అనుభవాన్ని అందరూ వినియోగించుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, దేవాదాయ శాఖ ఆర్జేడీ రామకృష్ణారావు, డిప్యూటీ కమిషనర్ సునీత, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**-యువతకు సాంకేతిక నైపుణ్యాలు, వృత్తిపరమైన శిక్షణ అవసరం...**

**-భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**-యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి జిల్లా,జూన్ 01,క్రైమ్ మిర్రర్ :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే సాంకేతిక నైపుణ్యాలు , కమ్యూనికేషన్ స్కిల్స్ , వృత్తి పరమైన శిక్షణ ఎంతో అవసరమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం టీం సొసైటీ,మ్యాజిక్ బస్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణా తరగతులు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భువనగిరి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా, టీం సొసైటీ ఫండ్స్ నిధులతో 12 రోజులపాటు నిర్వహించే ఈ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ శిక్షణా శిబిరాన్ని ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించి, విద్యార్థులకు అందించనున్న శిక్షణా కార్యక్రమాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , చాట్ జి.పి.టి పాత్ర ఎంతో కీలకమైనదని, ఇటువంటి అత్యాధునిక సాంకేతికతపై జిల్లా యువతకు ఉచితంగా శిక్షణ అందించడం అభినందనీయమని కొనియాడారు. నిరుద్యోగ యువత ఈ 12 రోజుల శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ఇంటర్వ్యూ ,నైపుణ్యాలను నేర్చుకొని ఉద్యోగ సాధనలో ముందుకు రాణించాలని ఆయన ఆకాంక్షించారు. యువత ఉద్యోగ అవకాశాలు పొందాలంటే ఈ ట్రైనింగ్ సెంటర్ ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకుని ఉపాధి అవకాశాలను పెంచుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ




కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ యువకులను దృష్టిలో పెట్టుకొని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం పొందేందుకు శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వం యువత సాధికారతకు ప్రాధాన్యత ఇస్తుందని, నైపుణ్య శిక్షణ ద్వారా వారి భవిష్యత్తును మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడం, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించడం ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకొని స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పొందెందుకు ఈ కేంద్రం దోహదపడుతుందని అన్నారు.శిక్షణ కార్యక్రమాలను నాణ్యంగా నిర్వహించి ఎక్కువ మంది యువతకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి , జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి, ఆర్డీవో కృష్ణారెడ్డి, విద్యార్థులు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.